# India Independence Day : న్యూజెర్సీ శ్రీశివ విష్ణు దేవాలయంలో ఘనంగా భారత స్వాతంత్ర్య వేడుకలు



India Independence Day : అమెరికా న్యూజెర్సీలోనూ భారతీయ త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగిరింది. ప్రవాస భారతీయులు ఈ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. సాయిదత్త పీతం మరియు కల్చరల్ సెంటర్ అయిన ‘శ్రీ శివ విష్ణు’ దేవాలయంలో భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.




ఈ జెండావిష్కరణకు ముఖ్య అథిగా ఎడిసన్ మేయర్ 'సామ్ జోషి', అసెంబ్లీయన్ 'స్టెర్లే స్టాన్లీ', కమిషనర్ ఎమెరిట్యూస్ 'ఉపేంద్ర చివుకుల', కౌన్సిల్ మ్యాన్ అజయ్ పాటిల్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.




ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు ఎంఎస్ ఖారా, కృష్ణ కుమార్, వీరేంద్ర తెవాటియా, పీతర్ కొత్తారి, రాజీవ్ బబ్రి, బిరల్ పటేల్, మానసి మాథుర్ పాల్గొన్నారు.



ఇక జెండా పండుగలో శివకుమార్ చికినె గారితోపాటు బీజేపీ నేత పాతూరు నాగభూషణంలు పాల్గొని అంబరంగా చేసుకున్నారు. అనంతరం దేవాలయంలో పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.

